## చికిత్స పొందుతూ మహిళ మృతి

కులకచర్ల, జనవరి 11 : చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందిన సంఘటన కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామ సమీపంలో జరిగింది. ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి కథనం ప్రకారం.. పుట్టపహాడ్ గ్రామానికి చెందిన గొల్ల బందెమ్మ(55) శుక్రవారం సాయంత్రం తన ఇంటి ముందు ఊడుస్తుండగా అనంతసాగర్ గ్రామానికి చెందిన వడ్డె నవీన్ బైక్‌పై అతివేగంగా వస్తూ ఆమెను ఢీకొట్టాడు. దీంతో ఆమెకు కాలు విరగడంతో పాటు తలకు గాయాలయ్యాయి. 108లో మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందిందని, మృతురాలి భర్త వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# నాటుకోడి.. లాభసాటి..

- గ్రామాల్లో విరివిగా పెంపకం
- సంక్రాతి పండుగపూట ఫుల్లు గిరాకీ



ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 11 : నాటుకోడి సహజసిద్ధంగా పెరగడం.. పుష్కలమైన పోషకాలు ఉండటంతో వీటి మాంసానికి డిమాండ్ ఎక్కువ. ముఖ్యంగా ముఖ్యంగా సంక్రాతి పండుగ సందర్భంగా నాటుకోళ్లకు ఫుల్ గిరాకీ ఉంటుంది. పల్లె, పట్టణం తేడా లేకుండా మాంసం ప్రియులు మటన్‌కు బదులుగా నాటుకోడి కూరను ఆరగించేందుకు ఆసక్తి చూపడం కనిపిస్తున్నది. పల్లెలోని నిరుద్యోగ యువకులు నాటుకోళ్ల పెంపకాన్ని ఉపాధి మార్గంగా ఎంచుకుంటున్నారు. బాయిలర్ కోళ్ల పెంపకంతో పోల్చితే రిస్క్ తక్కువ, మందులు సైతం అంతగా వాడాల్సిన అవసరంలేదు. సహజసిద్ధంగా ఇండ్ల మధ్య, పెరట్లలో పెంచుకోవచ్చు. ఇటీవలి కాలంలో చాలా మంది షెడ్లలోనూ నాటుకోళ్లను పెంచుతున్నారు. మామూలు రోజుల్లో ఒక్కో కోడిపెట్ట రూ.300, కోడిపుంజు రూ.400ల వరకు పలుకుతుంది. కాని, సంక్రాతి పండుగ సందర్భంగా పండుగ సందర్భంగా ఒక్కో కోడిపెట్ట రూ.500, పుంజు 700ల వరకు విక్రయిస్తున్నారు.

### ఆరోగ్యానికి ఎంతో మంచిది

బాయిలర్ కోళ్లతో పోల్చితే నాటుకోడి మాంసం ఆరోగ్యానికి మంచిదని ప్రజల నమ్మకం. ఎందుకంటే ఈ కోళ్లు సహజ సిద్ధమైన ఆహారాన్ని తీసుకోవడం, మాంసం రుచిగా ఉండటంతో తీసుకునేందుకు ఆసక్తి చూపుతుంటారు. మేక, గొర్రెల మాంసంలో కొవ్వు ఎక్కువగా ఉండటంతో నాటుకోడి మాంసాన్ని ఆరగిస్తున్నారు. నాటుకోడి మాంసం కోసం ప్రజలు బారులు తీరుతుంటారు. నాటుకోళ్లను కొనేందుకు ఎన్ని డబ్బులు చెల్లించడానికైనా వెనుకాడటంలేదు.

### భలే క్రేజీ

ఒకప్పుడు గ్రామీణులు ఇంటింటా కోళ్లను పెంచుకునేవాళ్లు. చుట్టాలు వచ్చినా, పండుగలు వచ్చినా కోడి కూర వండేవారు. మారిన జీవనశైలితో పాటు కోళ్లతో పెంపకం, వాసన తదితర ఇబ్బందులను గమనించిన పల్లె ప్రజలు వీటి పెంపకాన్ని తగ్గించారు. ఈ క్రమంలో బాయిలర్ కోళ్లు రావడం, ప్రతి ఊరిలో చికెన్ సెంటర్లు వెలియడంతో ప్రజలు ఈ చికెన్ వైపే మొగ్గు చూపారు. బాయిలర్ చికెన్ వండటం సులభం కావడం, ఎప్పుడంటే అప్పుడు దొరికే అవకాశం ఉండటంతో ప్రజలు నాటుకోడిని మరిచిపోయారు. కరోనా వైరస్ ప్రభావంతో ప్రజలు నాటుకోడి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రొటీన్లతో కూడిన ఆహారంతో ఇమ్యూనిటీ పెంచుకోవాలని వైద్యులు సూచిస్తుండటంతో నాటుకోడి మాంసానికి గిరాకీ పెరిగింది.



పరిగి : స్వాతంత్య్ర సమరయోధుడు ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# ఓబన్నకు ఘన నివాళి

పరిగి, జనవరి 11 : స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డె ఓబన్న 218వ జయంతి సందర్భంగా శనివారం పరిగిలోని కొడంగల్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకుడు లాల్‌క్రిష్ణప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

### మందిపల్‌లో..

కులకచర్ల : చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్ కోరారు.



కులకచర్ల : మందిపల్‌లో వడ్డె ఓబన్న జయంతిని నిర్వహిస్తున్న నాయకులు, సంఘం సభ్యులు

## చైన్ స్నాచింగ్

పరిగి, జనవరి 11 : పరిగి బస్టాండ్‌లో శనివారం రాత్రి చైన్ స్నాచింగ్ జరిగింది. కులకచర్ల మండలం సాల్వీడ్ గ్రామానికి చెందిన అనిత శనివారం హైదరాబాద్‌లో టెట్ ఎగ్జామ్ రాసి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వెళ్లడానికి రాత్రి 8 గంటల సమయంలో పరిగిలో మహబూబ్‌నగర్ బస్సు ఎక్కుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు అనిత మెడలో నుంచి 2 తులాల బంగారు గొలుసు కొట్టేశారు. పోలీసులకు సమాచారం అందించగా వారు బస్టాండ్‌కు చేరుకొని పరిశీలించారు. పరిగి బస్టాండ్‌లో చైన్ స్నాచింగ్ ఇటీవలే ఒకటి జరుగగా, మరోటి శనివారం జరిగింది. ఈమేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గొలుసు దొంగతనంపై కన్నీటిపర్యంతమవుతున్న బాధితురాలు అనిత



కొమురంభీం జయంతిని ప్రభుత్వం ద్వారా అధికారికంగా నిర్వహించేందుకు సీఎం నిర్ణయించడం అభినందనీయమని కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పాంబండ దేవాలయ కమిటీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం కులకచర్లలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. - కులకచర్ల, జనవరి 11



మండల కేంద్రంలో శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి వేద పండితులు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు., మధ్యాహ్నం కల్యాణం నిర్వహించినట్లు పూజారులు తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. - మర్పల్లి, శనివారం 11

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక.. సంక్రాంతి

- బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి

మణికొండ, జనవరి 11: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మణికొండ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలను కేపీఆర్ కాలనీ రోడ్ నెంబర్ 7లో నిర్వహించారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. న్యాయ నిర్ణేతలుగా రిటైర్డ్ ప్రొఫెసర్ సుధామాధవి వ్యవహరించారు. మొదటి బహుమతి పొందిన రమ్యకు రూ. 5 వేలు, రెండో బహుమతి పొందిన లతకు రూ.3 వేలు, మూడవ బహుమతి సాధించిన సంధ్యకు రూ. 2 వేలు, పలువురికి కన్సోలేషన్ బహుమతులను కార్తీక్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు ధూళిపాళ, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పటోళ్ల కార్తీక్‌రెడ్డి

### కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

వ్యవసాయ యూనివర్సిటీ : దేశంలోనే అత్యుత్తమ రాజకీయ నేత, మేధావి, మాజీ సీఎం కేసీఆర్‌ను కలవడం అదృష్టంగా భావిస్తున్నానని పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ నియోజకవర్గ సమస్యలు విన్నారని, ప్రధానంగా పేదల కాలనీల్లో సమస్యలను గుర్తుచేశానని పేర్కొన్నారు. శనివారం తన నివాసానికి వచ్చిన బీఆర్ఎస్ సులేమాన్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు జహీరొద్దీన్, ఇతర నాయకులను నుద్దేశించి కార్తీక్‌రెడ్డి మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌ను తాను ఇటీవల కలిసినట్లు తెలిపారు. ఆయన ఇచ్చిన ధైర్యంతో తాను మరింత ముందుకుసాగుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. నిరుపేద ముస్లింలు, బడుగులు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. నియోజవర్గ ప్రజలకు అండగా ఉంటానన్నారు. అంతకుముందు జహీరొద్దీన్ కార్తీక్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు అబ్దుల్ రెహమాన్, మగ్బుల్, రవి, షేక్ అమీర్, జుబేర్ పాల్గొన్నారు.

# మద్యం కోసం.. ఫోన్ తాకట్టు

- విడిపించమని అడిగిన పాపానికి స్నేహితుడి హత్య
- ముగ్గురు నిందితులకు రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న మియాపూర్ ఏసీపీ నర్సింహారావు, చిత్రంలో సీఐ క్రాంతి

మియాపూర్ , జనవరి 11 : మద్యం తాగేందుకు డబ్బుల్లేక తాకట్టు పెట్టిన ఫోన్‌ను విడిపించేందుకు నెలకొన్న వివాదంలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. మియాపూర్ ఠాణాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మియాపూర్ సీఐ క్రాంతి, మాదాపూర్ ఎస్‌వోటీ సీఐ సంజయ్‌కుమార్‌లతో కలిసి మియాపూర్ ఏసీపీ నర్సింహారావు వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన కేశవ్ బంగార్ (39 ) స్వరాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీలో పని చేశాడు. ఉపాధి నిమిత్తం 15 రోజుల కిందట మియాపూర్ ఠాణా పరిధిలోని హఫీజ్‌పేట్‌కు వచ్చాడు. హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో నివసిస్తూ లేబర్ అడ్డాలో పని కోసం వెళ్తున్నాడు. అదే అడ్డాలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన సహచర కూలీలు గండె సునీత్(23), సునీల్ మద్దానికర్(25), ప్రేమ్‌సాగర్‌నోడ్గి(24) పరిచయమయ్యారు. ఈ నెల 4న మద్యం తాగేందుకు సునీత్, మద్దానికర్ వద్ద డబ్బులు లేకపోవడంతో కేశవ్ బంగార్ ఫోన్‌ను తాకట్టు పెట్టి డబ్బులు తేవాలని, తదుపరి విడిపించి ఇస్తామన్నారు. అదే ప్రకారం డబ్బులు తేగా అందరూ కలిసి మద్యం సేవించారు. అదే రోజు సాయంత్రం రైల్వే స్టేషన్ సమీపంలో మద్యం సేవిస్తున్న సునీత్, మద్దానికర్‌ను కేశవ్ తాగిన మైకంలో తన ఫోనును విడిపించి ఇప్పించాలని గొడవపడ్డాడు. తమ సహచర మరో కూలీ అయిన ప్రేమ్ సాగర్ నోడ్గిని సైతం అక్కడికి పిలుపించుకోగా.. ముగ్గిరి మధ్య తీవ్ర వివాదం చోటు చేసుకున్నది. ఈ నేపథ్యంలో సునీత్, మద్దానికర్, నోడ్గి కేశవ్ సాగర్‌పై సిమెంటు ఇటుకతో దాడి చేశారు. ఈ నేపథ్యంలో కేశవ్ తలపై తీవ్ర రక్తస్రావమై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు.. కేశవ్ బంగార్‌ను సునీల్, మద్దానికర్, ప్రేమ్ సాగర్ హత్య చేసినట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, నేరాన్ని అంగీకరించారు. హంతకులను కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏసీపీ నర్సింహారావు తెలిపారు.కాగా, ఈ హత్య కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని అభినందించడంతో పాటు క్యాష్ రివార్డును అందించారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతాం



గూడూరు గ్రామ సీపీఎం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు

కందుకూరు, జనవరి 11 : మండల పరిధిలోని గూడూరు గ్రామ సీపీఎం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ తెలిపారు. శనివారం గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామ కార్యదర్శిగా ముకుల యాదయ్య, సహాయ కార్యదర్శిగా ప్రభువు, సభ్యులుగా వినోద, అనసూయ, యాదగిరి, యాదయ్య, అంజయ్య,కొమురయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ఎండగడుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతు బంధు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రజలకు మోసపూరితమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. నాయకులు గౌర శ్రీశైలం, సిద్ధం అంజయ్య పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

## శ్రీరమణ కాలనీ అభివృద్ధికి కృషి

వనస్థలిపురం, జనవరి 11: శ్రీ రమణ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. కాలనీ అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు శనివారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజా ధనం వృథాకాకుండా పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. రహదారి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కాంతారెడ్డి, మురళీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## వైజయంతి, సప్తశతి పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, జనవరి 11 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, ఎం.వి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో విహారి రచించిన జగన్నాథ పండిత రాయలు నవల సమీక్ష వ్యాసాల సంకలనంగా 'వైజయంతి' గ్రంథం ఆవిష్కరణ, సుధామ సంకలనంగా ఏడువందల సప్తపదులతో రూపొందిన సప్తశతి ఆవిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు, (ఐఎఎస్ రి) డా.కేవీ రమణాచారి విచ్చేసి జ్యోతి గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.వై. రామకృష్ణారావు, జి.వల్లీశ్వర్, సింహప్రసాద్, సీఎస్ రాంబాబు, మట్టిగుంట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ (మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనిటిక్స్) మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 16 వరకు, బ్యాచిలర్ ఆఫ్ ఇంటీరియర్ డిజైన్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 23 వరకు సంబంధిత కళాశాల ల్లో చెల్లించాలని చెప్పారు. అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్స్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 24 వరకు, రూ.500 అపరాధ రుసుముతో 30 వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని పేర్కొన్నా రు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఫ్యాకల్టీలకు సంబంధించిన కేటగిరీ 2 కింద పీహెచ్‌డీ ప్రవేశాలకు ప్రవేశపరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ. పాండురంగారెడ్డి తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 24 నుంచి వచ్చే నెల 23 వరకు తమ పేర్లను నమోదు చే సుకుని దరఖాస్తులు దాఖలు చేయాలని సూచించారు. రూ.2000 అపరాధ రుసుముతో మార్చి 5వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## వాయిదాపడిన ఎంఈడీ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో వాయిదా పడిన ఎంఈడీ పరీక్షా తేదీని ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందిన నేపథ్యంలో గత నెల 27న రాష్ట్రప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ రోజు జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయి దా వేశారు. ఈ పరీక్షను తిరిగి ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్షా సమయం, పరీక్షా కేంద్రాలలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## దూరవిద్య డిగ్రీ సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షా తేదీలు

ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ) ద్వారా అందించే సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ, తదితర కోర్సుల అన్ని సంవత్సరాల సప్లమెంటరీ ఇంటర్నల్, ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 18 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలను దూరవిద్య కేంద్రంలోనే నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, బిలిబ్ఐఎస్సీ, బీసీజే, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 5నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయండి

బడంగ్‌పేట, జనవరి11: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18వ డివిజన్ పరిధిలో శ్మశాన వాటిక పనులను కమిషనర్ సరస్వతి, డీఈ జ్యోతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి, కార్పొరేటర్లు మనోహర్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి తదితరులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. శ్మశాన వాటిక పనులను త్వరగా పూర్తిచేయించాలన్నారు.



శ్మశాన వాటిక పనులను పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

## ఆకట్టుకున్న రంగవల్లులు

ఆర్కేపురం: సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, సామాజిక సేవావేత్త ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీరామకృష్ణాపురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రామకృష్ణాపురం మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. గాలిపటాలు ఎగురవేస్తూ ఆనంద డోకలికల్లో మునిగితేలారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.

## విజయకుమార్‌కు డాక్టరేట్



వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 11 : ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యం ప్రధాన గ్రంథాలయంలో రీసెర్చ్ అసోసియేట్‌గా పనిచేసిన విజయ కుమార్‌కు జేఎన్‌టీయూ పీహెచ్‌డీ అందజేసింది. క్లౌడ్ కంప్యూటింగ్‌లో డిజైన్ ఆఫ్ ట్రస్ట్ మోడల్స్ యూసింగ్ సర్వీస్ ప్రొవైడర్ క్లెమ్స్ అండ్ యూజర్ రెస్పాన్స్ ఫర్ క్లౌడ్ ఎన్విరాన్‌మెంట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను విజయ్‌కుమార్ పీహెచ్‌డీ లభించింది. ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లికి చెందిన విజయ్‌కుమార్ ప్రాథమిక విద్యాభ్యా సం సొంతూరులో పూర్తి చేసి హైదరాబాద్‌లో స్థిరపడి ఉన్నత చదువులు కొనసాగించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బండ్లగూడ, జనవరి 11 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కిశోర్ తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ కాళీమందిర్ వద్ద నివాసం ఉంటున్న జయరాం(36) మతిస్థిమి తం సరిగా లేక అప్పుడప్పుడూ ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి వస్తుండే వాడు. దీంతో ఇంట్లో వారు అతడి చెతిపై పచ్చబొట్టు పేరు, ఫోన్ నెంబర్‌ను రాయించారు. అతడు ఎక్కడకు పోయినా స్థానికులు అతడిని గుర్తించి సమాచారం అందిస్తే ఇంట్లో వారు తీసుకెళ్లేవారు. ఈ క్రమంలో శుక్రవారం జయరాం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు.శ నివారం ఉదయం ప్రెస్టేజీ విల్లా వద్ద వైర్లతో ఉరి వేసుకుని మృతిచెంది కనిపించాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను సేకరించి మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు కేసు దర్యాప్తు చేపడుతున్నారు.